కథానిక:

# పతిత



రచన:
ిభూతి భూషణ వంధ్యోపాధ్యాయ

అనువాదం:
"కేరా"

ఉదయమే యింటిదగ్గర కూర్చుని వ్రాసు
కుంటున్నా. ఎవరో వచ్చి
ాయ్" అని పిలిచారు.
కదీక్షతో వ్రాసుకుంటున్నానేమో,
ం విసుగుగా "ఎవరు?" అని అడిగాను.

"నేను, హీరాని!" అని జవాబు వచ్చింది.

"ఏ హీరా?"

బయటకు వచ్చి చూశాను—చంటిపిల్లణ్ణి ఎత్తుకుని, మాసిన బట్టలతో, పదహారు పదిహేడేళ్ల పిల్ల నిలబడిఉంది. గుర్తుపట్టలేకపోయాను. చాలారోజుల తర్వాత తిరిగి ఊరికి రావటంవల్ల చాలామందిని గుర్తుపట్టలేను కూడాను.

"ఎవరు నువ్వు?" అని అడిగాను.

ఆ పిల్ల సిగ్గుపడుతూ జవాబిచ్చింది.

"మానాన్న రామచరణ్"

ఇప్పటికి గుర్తు వచ్చింది. రామచరణ్‌తో చిన్నప్పుడు నేను ఆడుకుంటూండేవాణ్ణి. ఐదారు సంవత్సరాలక్రితం రామచరణ్ యీ ప్రపంచంమీది వాంఛలను త్రెంచుకుని పరలోకానికి చేరు కున్నాడు. ఈ విషయంకూడా జ్ఞాపకం ఉంది. కాని అతనియింటి విషయాలు నాకేమీ తెలియవు. ఇంతపెద్ద కూతురుందని యిప్ప టికినాకు తెలిసింది.

"ఐతే నువ్వు రామచరణ్ కూ తురు వన్నమాట. పెళ్ళయే ఉంటుంది...అత్తవారు ఏవూరు?" అడిగాను.

"కాళీమాటీ"

"పిల్లవాడు, నీపిల్లవాడే న కుంటా...ఎన్నేళ్లు?"

"రెండుసంవత్సరాలు."

"అహా...రా...లోపలి వెళ్లు"

"మీకోసమే వచ్చాను బాబ య్...తమకు దాసీమని కావాలటగా?"

"దాసీమనిషా... ఉందిగా... ఎందుకు... ఎవరికి దాసీప కావాలి"

"నేనే చేస్తాను. నాకేం జీత యివ్వనక్కరలేదు. తిండి మాత్ర పెట్టండి"

"నీకు దాసీపనేమిటి? అ వారిల్లు ఉందిగా..."

ఆ పిల్ల జవాబేమీ యివ్వలేదు ఐనాయీవిషయాలన్నీ నాకు అ సరం లేదుకూడాను. వ్రాతపని ఆటంకం కలుగుతోంది. అంద కనే, "దాసీమనిషి అక్కరలేద ని స్పష్టంగా చెప్పేశాను.

తర్వాత ఆ పిల్ల యింట్లో వెళ్ళింది. బిచ్చం తీసుకుని వెడుతోంది— ఇంట్లోవాళ్లు కొద్దిగా బియ్యం యిచ్చినట్ట న్నారు.

ఆపిల్లవిషయమే మర్చిపోయాను. కా ఒకరోజున అకస్మాత్తుగా, రాయ్‌గా యింటివెనకాల కూర్చుని, మొగంవా ట్లుగా, ఆతురతతో, ఆ పిల్ల పుచ్చకాయ తింటూఉండటం చూశాను. ఆ పిల్ల తి విధం చూస్తే, కరువుగొట్టినట్టుగా తిన ట్లుంది. అప్పటికీ ఆకారం అలాగే ఉం మాసిపోయిన బట్టలు కట్టుకునిఉంది. ఈసా పిల్లవాడు దగ్గర లేడు. ప్రక్కనే బెల్ల పొట్లం ఉంది. అతృయ తృతీయప ర్భంలో రాయ్‌గారింట్లో కలశోత్సవం

గుంటుంది. అందుకనే యీపండ్లూ, యివీ దానంచేసి ఉంటారు, ఆ పిల్లముందు చిన్న మూట ఉంది. బియ్యం బిచ్చంగా పెట్టిన బాపతేయుంటుంది.

ఆరోజునే యీపిల్లవిషయం వాకబు చేశాను. అత్తవారింటికి వెళ్లదట. ఆ అత్తవారైనా అంతగా ఉన్నవాళ్లు కారు. రెండుపూటలా తిండికూడా సరిగాఉండదు. గడవకపోవటం వల్లనే యిక్కడ పడిఉంది. ఆ అత్తవారికైనా కోడల్ని తీసుకుని వెడదామనే ప్రసక్తే లేదు. ఇక్కడ పుట్టింటివాళ్ల స్థితికూడా అంతగానే ఉంది. రామచరణ్ భార్య వాళ్లింట్లోను వీళ్లింట్లోను పని చేసి, చిన్నపిల్లల్ని యిద్దరినీ పెంచుతోంది. ఏడాదినుంచి యీపిల్ల తల్లిదగ్గరనే ఉంది. తల్లిమాత్రం ఏం పోషిస్తుంది? పర్యవసానంగా ఆపిల్ల తనదారి తాను చూచుకోవలసి వచ్చింది.

ఒకరోజున మాటలసందర్భంలో మాయింట్లోదాసీది, యిలా అంది "హీరా మీయింట్లో పనిచేస్తానందికాదూ"

అవునన్నాను.

"జాగ్రత్త...బాబాగారూ... యింట్లోకి మాత్రం రానీయకండి. పచ్చిదొంగ"

"దొంగ...ఏం?"

"కంటికి కనబడిందల్లా ఎత్తుకుపోతుంది. అందుకనే ముఖర్జీగారింట్లోనుంచి పొమ్మన్నారు. కనబడినదల్లా తీసుకుని తినివేస్తుంది. గిన్నెల్లో అన్నంకూడా తినేస్తుంది. ఎప్పుడూ తిండే...ఎప్పుడూ అదే యావ. దానికి ఏనుగుతిండి పెట్టలేకనే ముఖర్జీగారు వదలించుకున్నారు. ఇప్పుడు ఊరికే యిటూ అటూ తిరుగుతోంది."

"తల్లిఏమీ చూడదూ..."

"తన పొట్టే నింపుకోలేదు. అందుకనే నాకు శక్తి లేదు, నీదారి నువ్వు చూసుకోమని చెప్పివేసింది. అందుకనే హీరా యిల్లిల్లు తిరుగుతుంటుంది."

అప్పటినుంచి ఆపిల్ల అంటే నాకు దయ ఏర్పడింది. ఎప్పుడన్నా యింటికి వస్తే, బియ్యం, నాలుగు డబ్బులూ యిస్తూండేవాణ్ణి. రెండుమూడుసార్లు మధ్యాహ్నం పూట మాయింట్లో తిండికూడా పెట్టించాను.

సుమారు ఒక నెలతర్వాత, యింటిముందు ఏడుపు వినబడి, యివతలికి వచ్చి చూశాను హీరా ఏడుస్తూ మాయింటివైపే వస్తోంది. తన యింటికి వచ్చి ముష్టిఅడిగిందని మధుచక్రవర్తి, ఆపిల్లదగ్గరున్నదంతా లాక్కుని, చావగొట్టి, ఆఖరుకు ముష్టిమూకుడుకూడా పగలగొట్టాడట.

నాకు మహా కోపం వచ్చింది. ఊరికి పెద్దను. గ్రామసేవాసమితి సెక్రటరీని కూడాను. అప్పుడే మధుచక్రవర్తికి కబురంపాను. రంగుఉత్తరీయం కప్పుకుని, పళ్లు తుడుచుకుంటూ, నా బంగళాదగ్గర హాజరయాడు.

"మధూ...ఆ పిల్లను కొట్టావుట..."

"అవును అన్నయ్యా... ఒక్కసారే కొట్టాను. ఇది పచ్చిదొంగ. కోపం ఆపుకోలేకపోయాను. ఏంచేసిందో తెలుసా. ఇంటి బిచ్చానికి వచ్చి తోటలో దూరి, సవాశేరు పచ్చిమిరపకాయలు తుంపుకుంది. ఇలాగే ఒకసారివచ్చి ఇంటిముందుచెట్టునుంచి కోసుకుంది. ఆరోజున ఏమీ అనలేదు. కాని యివ్వాళ కోపం ఆగలేదు. నేనేం అబద్ధం ఆడనుకూడా. ఒక్క లెంపకాయ వేశాను."

ఏమైనా సరే నువ్వు పెద్ద అపరాధం చేశావు. ఆడదానిమీద చెయ్యి చేసుకున్నావంటే అర్థం యేమిటి? ఛీ...ఎంత సిగ్గుచేటుపని... ఏవైతే లాక్కున్నావో అవి తిరిగి యిచ్చెయ్యి."

మధుచక్రవర్తియింటికి యికముందు ఎప్పుడూకూడా బిచ్చానికి వెళ్లవద్దని హీరాకు చెప్పాను.

ఆరోజుల్లో కరువువచ్చిపడింది. బజార్లోబియ్యం దొరకటంలేదు. బిచ్చగాళ్లకు పిడికెడు బియ్యం ఎవరూ వెయ్యలేకపోతున్నారు. ఈ రోజుల్లోనే ఒక రోజున వీధిలో బిచ్చం అడుక్కుంటూ పిల్లవాణ్ణి ఎత్తుకుని హీరా కనపడింది.

నన్ను చూసి అమాయకంగా "వచ్చారా బాబాయ్" అంది—ఏదో ఒక మహత్తరమైన విషయాన్ని ఎన్నాళ్లనుంచో చెప్పాలనుకుని నిరీక్షిస్తున్నట్టుగా...

"ఏమిటే" అన్నాను.

"ఏంలేదు...ఇవ్వాళ మీ యింటికి వస్తాను."

"సరే...యివ్వాళ మాయింట్లో తిను" అన్నాను. హీరా చాలా సంతోషపడింది.

పనసచెట్టుక్రింద గట్టుమీద కూర్చుని హీరా భోజనంచేసింది. ఇద్దరుమనుషులు తినే తిండి ఒక్కర్తే తింది. కడుపునిండా తిండి దొరికితే జీవి ఎంతగా సంతోషిస్తుందో, ఆరోజున హీరా మొహం చూసి తెలుసుకున్నాను. అందుకనే యింట్లోదాన్ని పిలిచి "కాస్తంత చేపలూ అవీ వేసి బాగా తిండిపెట్టు" అన్నాను.

ఒకరోజున యోగేపురపు హరిదా బైరాగిని పిలిచి అడిగాను "మీ వీధిలో ఉండే హీరా అత్తింటికి పోదేం?"

"మొగుడు యింట్లో ఉండనివ్వడు"

"ఎందుకని?"

"దీనికథ బోలెడుంది. అది పట్టి తిండి పోతు. గిన్నెల్లోదంతా కాజేసి తింటుంది పాలు పెరుగు అయితే ఉండవు. అంద కనే అత్తవారు యింట్లోనుంచి వెళ్ల గొట్టారు."

"ఇదేనా దాని తప్పు... ఇంతకంటె యింకేం లేదూ?"

"నాకు తెలిసింది యిదే. ఇంతకుతప్ప మరేం లేదు.

వాళ్ళయినా ఉన్నవాళ్లు కారు. లే పోతే దీనికోసం ఎవరైనా కోడలి యింట్లోనుంచి వెళ్ళగొడతారా" అన్నాడు.

తర్వాత కొంతకాలంపాటు హీ కంటికి కనబడనేలేదు. ఒకరోజున హీ యిల్లుఉన్న వీధిలోనే కాపురముం ఆవిడ అంది "ఈ తంతు మీరు విన్నారా?"

"ఏమిటి?"

"అదే... మా వీధిలో ఉండే హీర 'వనగ్రామం' వెళ్లి పేరు వ్రాయించుకుంది"

నాకు ఎంతో దుఃఖం వచ్చింది. ఈ దేశంలో 'పేరువ్రాయించుకోవటం' అంటే

(33-వ పేజీ చూడుడు)

రు. 100 బహుమానం
(గవర్నమెంటు రిజిస్టరు)
తెల్లవెంట్రుకలను అంత మొండించం రంగులు వాడకండి. మా ఆయుర్వేద సువాస "సెంట్రల్ మోహిని ఆయిల్" 60 ఏళ్ల నల్లగా ఉంచును. ఇది మీ దృష్టిని తల నొప్పిని కుదుర్చుతుంది. కొన్ని తెల్లబడితే రూ. 2-8-0 తో ఒక సీసా (మూడు ఒకసారి 6-8-0) కొనండి. హెచ్చు తె 3-8-0 పెట్టి (మూడు ఒకసారి 9-0-0.) తలం తెల్లబడితే రు. 5-0-0 లది (మూడు ఒకసా రు. 12) కొనండి. ఇది అబద్ధమని ఋజువుచే వారికి రు. 100 బహుమానం. పూర్ణ విశ్వాసా అణాన్నర స్టాంపు పంపి గ్యారంటీ తీసుకొన
**Bharat Kalyan Aushadhalaya,**
Post Bag No 6725, Calcutta. (A-

# పతిత

(10- వ పేజీ తరువాయి)

వేశ్యావృత్తిని స్వీకరించడం అన్నమాట. ఐతే ఆఖరుకు హీరా నీతితప్పిందన్నమాట. ఇదేమంత ఆశ్చర్యపడవలసిన విషయం కాదు—ఐనా స్వంతఊరిపిల్ల... అందుకనే విచారం వేసింది.

1944 వ సంవత్సరం గడిచిపోయింది. రోడ్ల ప్రక్కన యింకా అస్థిపంజరాలు కనబడుతూనే ఉన్నాయ్... త్రిపురజిల్లా శరణార్థులు ఆకలితో అటమటించి తమ దీనావస్థచిహ్నాలను ఈలోకపు హృదయం మీద ముద్రించి మరిపోయారు. ఎవరు ఎక్కడినుంచి వచ్చారో, తిరిగి ప్రదేశాలను చేరుకోలేకపోయారు కూడా.

పుష్యమాసం నడుస్తోంది. మంచు దట్టంగానే కురుస్తోంది. ఒక విద్యాలయపు వార్షికోత్సవ సందర్భంలో పట్టణానికి వెళ్ళాను. తిరిగివస్తూ ఒక వీధిగుండా బజారుకు వెడదామనే ఉద్దేశంతో ఆవీధిలో కొంతదూరం వెళ్లానోలేదో "బాబాయ్ గారూ"అని ఎవరో పిలిచిన కేక వినబడింది.

"ఎవరు?" అడిగాను.

"నేను"

చీకట్లో సరిగా చూద్దామని ప్రయత్నించా. ఒకయింటిముందు రంగుచీర కట్టుకుని ఒక అమ్మాయి నిలబడి ఉంది. చీరరంగు చీకటితో కలిసిపోయింది. కేవలం రెండుచేతులుమాత్రం కనబడుతున్నాయ్. దగ్గరకు వెళ్లి "ఎవరు?" అని అడిగాను.

"ఇంకా గుర్తుపట్టలా? నేను హీరాని"

ఆ అమ్మాయి హీరా అని చెప్పినప్పటికీ యింకా నాకు సరిగా గుర్తురానేలేదు. "ఏ హీరాని?" తిరిగి ప్రశ్నించా...

నవ్వింది "మీ ఊరు హీరానే... బలేగా... మరిచిపోయారే... మా నాన్న రామచరణ్ బైరాగి... ఈ పట్టణంలో నాట్యకత్తె నయాను."

జీవితపు అంతిమసార్థకతను పొంది, ఇంతకంటె గర్వింప దగిన విషయం వేరే లేదన్న స్వరంలో జవాబు చెప్పింది. ఇంత పెద్ద పట్టణంలో నాట్యకత్తె అవటం ఎంత అదృష్టం...ఆ యోగం అందరికీ పడుతుందా, అన్నభావాన్ని వెలిబుచ్చింది ఆమె మాటలతీరు. గ్రామానికి చెందిన ఎవరో ఒక వ్యక్తి వెంట ఉన్నాడు—స్నేహితుడనుకుంటూ...

జవాబు చెప్పేలోగానే "దయచేసి మా యింటికి రండి" అని ఆహ్వానించింది.

"ఇప్పుడు కాదు...నాకు చాలా పని ఉంది" అన్నాను.

"ఏం పని...ఎందుకని?"

"ఇంటికి వెడతాను"

ఆ అమ్మాయి ప్రతిమాలుతూ అంది: "తప్పకుండా రావాలి...మీ పాదధూళితో మాయింటిని పవిత్రం చేయాలి...తప్పదు"

ఏమనుకుని వెళ్లానో నాకే తెలియదు, ఆమె యింటికి వెళ్లాను. వెనకవైపున గడ్డికప్పు గల యిల్లు...మధ్యలో ఒక గది... గదిలో ఎత్తుపీఠంమీద తివాచీ...పక్క పరచి ఉన్న ఒకమంచం ఉన్నాయ్. గోడల మీద విదేశపు సిగరెట్ల ప్రకటనల తాలూకు రెండు మూడు బొమ్మలున్నాయ్...ఒక బొమ్మలో దొరసాని సిగరెట్టు త్రాగుతున్నట్టుగా ఉంది. బల్లమీద ఆముదం దీపం వెలుగులో మెరుస్తున్న ఇత్తడి పాత్రలు కనబడ్డాయ్... నేలమీద పాత చాప పరచి ఉంది. ఆ అమ్మాయిఫొటో, కృష్ణభగవానుని చిత్రం గోడమీద వ్రేలాడుతున్నాయ్. గదిలో ఒకమూల రెండు తబలాలు... హుక్కా గొట్టం...ఫొగాకు...యింకా ఏవేవో ఉన్నాయ్...

హీరా కాస్తంత గొప్పగా అంది "మా యిల్లు చూశారా"

"మంచి యిల్లు...అద్దె ఎంత?"

"ఏడురూపాయలన్నర"

"బాగానే ఉంది"

హీరా చెంబుతో నీళ్లు తెచ్చి "కాళ్లు కడుక్కోండి" అని అంది.

"ఎందుకు? కాళ్లు కడుక్కోవలసిన అవసరం ఏం లేదే? ఇప్పుడే వెళ్లి పోతానుగా"

"కాస్త టీ త్రాగి వెళ్లండి బాబాయ్"

ఇక్కడ టీ త్రాగటానికి మనస్సు ఎలా అంగీకరిస్తుంది? చెడిపోయినదాని యిల్లు హృదయం కుదించుకు పోయింది.

"నాకు టైము లేదు...ఏమీ తినను"అని జవాబిచ్చా..

హీరా కొద్దిగా అనుమానపడింది. "నేనేం వినను...ఏమైనా సరే...మీరు కూర్చోవలసిందే" అంది.

చిన్న బల్లమీదనుంచి టీ కాచే గిన్నె తీసి, శుభ్రంగాతుడిచి నాకు చూపిస్తూ "దీన్ని కొన్నాను. టీ కాచి మీకు యిస్తాను. నాకు టీకాచటం చాతనవును కూడా"అంది.

ఆ గిన్నెఐనా అంత గొప్పది కాదు.


సర్వోత్కృష్టమైన

"కానన్ దేవన్"

టీ మాత్రమే త్రాగండి.

Kanan Devan Tea

KANAN DEVAN TEA

Quality Production

కర్నూలు, అనంతపురం, కడప & చిత్తూరు జిల్లాలకు

కె. ఎ. జోషి, అనంతపురం.

టోకు వ్యాపారస్తులకు విశేష సౌలభ్యము

వివరములకు నేడే వ్రాయండి.

హీరాను సంతోషపెట్టటానికి "చాలా బాగుంది" అన్నా.

సంతోషంతో యింట్లోఉన్న ఒక్కొక్క వస్తువు చూపించటం ప్రారంభించింది. అద్దం, చిన్నగడియారం, అందమైన బొమ్మ... "ఇది ఎలా వుంది?, అది బాగుందా, లేదా?" అని అడిగింది. ఇవన్నీ కొన్నదట. ఆ పిల్ల సంతోషం, ఉత్సాహం చూసి తుచ్ఛమైన వస్తువులనుకూడా పొగడవలసివచ్చింది. హీరాను యీ దారినుంచి తప్పించి బాబాయ్‌ని అయినందుకు నా కర్తవ్యం నెరవేర్చాలని, ఆమెకు నచ్చజెప్పాలని లోలోపలనే ఆలోచించటం ప్రారంభించా. కాని హీరా సంతోషాన్ని చూస్తుంటే యీ మాటలు పెదవులు దాటి పైకి రానేలేదు.

ఎన్నడూ అనుభవించి ఎరుగనివాడు, త్యజించమని ఉపదేశంచేస్తే వాడిని పరమహితుడయిన సాధువని అనవచ్చు...కాని జ్ఞాని అనటానికి వీల్లేదు. నిన్న మొన్నటి వరకూ ఆమె అడుక్కుని తింది. ఈ నాడు యీ దారి త్రొక్కటం వల్ల తిండికీ గుడ్డకూ కొరత తీరిపోయింది, ఇంతవరకు యిళ్లిల్లు అడిగి, తిట్లు తింటూన్న వ్యక్తి, యివ్వాళ తనయింట్లో తన ఊరివ్యక్తికి, టీ కాచి యివ్వగలిగింది...అదైనా స్వంతంగా కొన్న గిన్నెతో. ఆమె తండ్రి పట్టణం మొగం చూసి ఎరగడు...గిన్నెతో టీ కాచుకు త్రాగటం అసలే లేదు...అలాంటి వాడికూతురు విందుచేస్తోంది. ఆమెదృష్టిలో యిదే ఆమె జీవితపు ఉచ్ఛదశ. దానిని నీచ క్షుద్రం అనే నిందాపదాలను ప్రయోగించటం నాకు చేతకాలేదు.

నా నిశ్చయాన్ని అంటిపెట్టుకుని ఉండలేకపోయాను. హీరా టీ కాచటానికి లోపలికి వెళ్లింది. టీ కాచి తీసుకువస్తూ, చిన్న కంచు పళ్లెంలో, పట్టణంలో తయారయిన మిఠాయి, రెండుమూడు బొప్పాయి ముక్కలు కూడా తెచ్చింది ఎంతో శ్రద్ధతో. అవన్నీ పీటమీద పెట్టి నాముందు పెట్టింది.

నిజానికి నాకు చాలా అసహ్యంగా ఉంది. నాజన్మలో ఎప్పుడూ యిలాంటిచోట కూర్చుని తినలేదు కూడా...

కాని హీరా బలవంతం, ఆమె అమాయకపు ముఖం చూసేసరికి పళ్లెంలో కొద్దిగా కూడా వదలివెయ్యటానికి మనస్కరించలా. హీరా చాలాసంతోషపడింది. ఆమెముఖం చూస్తేనే తెలిసిపోయింది. అంది "టీ ఎలా ఉంది బాబాయ్?'

నిజానికి టీఏమీ బాగుండలా...దానిలో రుచీ లేదు...సువాసనా లేదు. "టీ ఎక్కడిది?" అడిగాను.

"ఈ బజారుదే"

"నువ్వు టీ త్రాగుతావా?"

"ఆ...రెండుపూటలా టీ త్రాగితేనే గాని ఇప్పుడే పనిచేయలేను బాబాయ్" అంది.

ఇది ఆ హీరాయేనా అని నాకు నవ్వు వచ్చింది. అప్పటి ఆమెఆకారం తిరిగి జ్ఞాపకం వచ్చింది. రాయ్‌గారి యింటిదగ్గర కూర్చుని కరువుగా పుచ్చకాయ తినే హీరా, ఇప్పుడు టీ త్రాగందే కాలు క్రింద పెట్టలేదు.

"ఇక వెడతాను హీరా...చాలా పొద్దుపోయింది. దూరంకూడా వెళ్లాలి" అన్నా.

నన్ను తొందరగా వదలిపెట్టడం హీరాకు యిష్టంలేదు. పల్లెలో వాళ్లు ఎలా ఉన్నారు. వీళ్లు ఏమయ్యారు? అని అన్నీ అడగటం ప్రారంభించింది. మళ్లీ అంది "బాబాయ్ ఒక్క మాట...అమ్మకి ఐదు రూపాయలు యిస్తాను. చాటుగా తీసుకువెళ్లి యివ్వండి. వీధిలోవాళ్లకు తెలియనివ్వకండి. అప్పుడప్పుడు అమ్మకు నా శక్తికొద్దీ పంపుతూనే ఉన్నాను. పోయిన నెలలోధోవతీకూడా పంపించాను"

"ఎవరి కిచ్చి పంపావ్?"

"వినోద గోప్ వచ్చాడు...ఆయన కిచ్చి చాటుగా పంపాను"

"నీ పిల్లాడు ఎక్కడ?'

"అమ్మదగ్గరనే ఉన్నాడు. ఇంక యిక్కడికి తీసుకువచ్చేస్తాను. అక్కడ తిండికీ కష్టంగా వుంది. ఇక్కడేం దానికి యిబ్బంది లేదు. బాబాయ్...బజారు మిఠాయి తినలేక మొహం మొత్తిపోయింది. పూరీలూ అన్నీ బాగా తిన్నాను. ఆ మర్రి చెట్టుక్రింద కొట్లో మసాలా బంగాళా దుంపలతో చేస్తాడు. అలాంటిది ఎప్పుడూ నే తిననే లేదు. మీరు కాసేపు కూర్చోండి నేను తీసుకువస్తా...తింటూ యింటికి వెడుదురుగాని"

హీరాఅమాయకత్వం చూస్తే కోపానికి బదులు నవ్వువస్తుంది. "ఇక వెడతాను డబ్బు మనియార్డరు చేయి. ఎవరిచేతికన్నా యిస్తే వాళ్లు యిచ్చిందీ లేనిదీ తెలియటం కష్టం కూడాను. వినోద్ మీ అమ్మకు డబ్బు యిచ్చాడని నీకు నమ్మకం ఏమిటి?" అన్నాను.

ఇంతవరకు హీరాకు యీ విషయమై సందేహం కలగనేలేదు. "రూపాయలు వాళ్ల చేతా వీళ్ళచేతా పంపాను బాబాయ్... అందాయో లేదో" అంది.

"ఇప్పటివరకు, ఎన్ని రూపాయలు పంపావ్?"

"ఏభై రూపాయలకు పైగా పంపాను. ఐనా నాకు లెక్కఏం తెలుసు? అమ్మ కష్టపడుతుంటే ఎలా చూస్తూ ఊరుకోను?"

"ఎవరి కిచ్చి పంపావ్?"

హీరా సిగ్గుపడింది. తెలుసుకున్నా- హీరాదగ్గరకు పల్లెలో మనుష్యులు వస్తూ పోతూంటారు. "సర్లే...ఆ ఐదు రూపాయలు ఇయ్యి...వెడతా" అన్నా.

"అప్పుడప్పుడు వస్తూండండి బాబాయ్.. దూరాన ఒక్కదాన్ని ఉండిపోయాను. చూసి పోదురుగాని" అంది. పుట్టింటినుంచి వచ్చిన ఆప్తబంధువునిచూసి మురిసే అత్తింటి కోడలికవలిక ఆమెముఖంలో ద్యోతకమయింది.

పల్లెకుతిరిగివచ్చి హీరాతల్లికి ఐదు రూపాయలు యిచ్చాను. "ఎప్పుడన్నా నీకు ఎవరైనా డబ్బుయిచ్చారా?" అనికూడా అడిగా.

హీరాతల్లి ఆశ్చర్యపోయి "ఎవరూ యివ్వలేదే... ఎందు కనియిస్తారు?" అంది.

వినోద్‌గోపీవిషయం చెప్పగలను. కాని గల్లంతు అయిపోతుంది. నాకూ హీరాకూ దోస్తీ ఉందని. ఈముసలితనంలో దానిదగ్గరకు పోతున్నానని, వినోద్ అనుకోవచ్చు. అందుకనే యితరులతో చెప్పవలసిన అవసరం నాకేం కనబడలా...

---

ఉత్తమ శైవమతగ్రంథము

**పండితారాధ్యచరిత్ర**

**వెల రు 5-0-0 లు**

ప్యాకింగిపోస్టేజి రూ. 1-4-0.

**ఆంధ్రగ్రంథమాల**

పోస్టుబాక్సు 212, మదరాసు 1.